శ్రీహరి విలాసము

13288

శ్రీరస్తు.

# శ్రీహరిశతకము.

ఇది

అమలాపుర వాస్తవ్యుఁడు ధన్నవాడ ఆనందరావుచే
రచింపఁబడినది.

మొదటికూర్పు 500.

కాకినాడ

శ్రీ సరస్వతీ ముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రకటింపఁబడినది.

1915.

వెల రు 0—1—0.

శ్రీరామచంద్రాయనమః

# శ్రీ హ రి శ త క ము.

శ్రీ రమణీమణీహృదయ ♦ సింధుతరంగవిహారి, దివ్యజా
తారివిదారి, సాధుజన ♦ తాపనదీప్రమనఃప్రచారి, శ్రీ
కారి, నిరంతరోల్లసిత ♦ కౌస్తుభరత్నసమగ్రహారి, వా
చారచితాగమాంచలవి ♦ చారి, శుభప్రద శౌరి శ్రీహరీ

ఉ. మక్కువతోడఁ గేల్మొగిచి ♦ మాటికి మాటికి నెమ్మనంబునన్
మ్రొక్కులొనర్తుఁ బాల్కడలి ♦ ముద్దులపట్టికిఁ గల్మిచెల్వకున్
జుక్కలఱేనిసోదరికిఁ ♦ జొక్కపుదొంతికినీ పొలంతికిన్
జక్కెరవిల్తుతల్లికిని ♦ సంతసనింపఁగ శౌరి శ్రీహరీ. 2

చ. పొలుపుగమోములందు మను ♦ ప్రొద్దులిఖించుచు వేల్పుఁ బెద్దయై
తెలివిరిదమ్మిగద్దెపయిఁ ♦ దేజముతోఁ గొలువుండు సామికిన్
బలుకువెలంది పెన్మిటికిఁ ♦ బల్మఱుఁ మ్రొక్కుదు భక్తియుక్తిసాం
పలరఁ గృపారసంబునఁ ♦ జిరాయువొసంగఁగ శౌరి శ్రీహరీ, 3

చ. అలుకవహించినావొ ! జలజాస్యసురాణి ! పురాణి ! వాణి ! మో
యలికులవేణి ! నాయెడ స ♦ నాదరదృష్టులఁ జిమ్మకమ్మ నిన్
దలఁచెద నామనంబున ను ♦ దారకవిత్వమహత్త్వసిద్ధికిం
చెలిమిని నీకథాస్తుతికి ♦ నెంతయుఁ గొల్చెద శౌరి శ్రీహరీ. 4

చ. ఇరువుగఁ గేలుమోడిచెద ♦ నిద్దఱుతల్లుల ముద్దుబిడ్డకున్
గరికలపూజమెచ్చుకొను ♦ గట్టుల పుట్టువనుంగుపట్టికిన్
మెఱసెడి పాపజందెముల ♦ మేటికి నేనుఁగుమోముసామికిన్
జిరతరవిఘ్నముల్ దొలఁగఁ ♦ జేయఁగఁ గోరుచు శౌరి శ్రీహరీ. 5

ఉ. ఆదిని బుట్టఁబుట్టువు న ♦ నంతరమందల వ్యాసకాళిదా
సాది మహాకవీంద్రులిల ♦ యందు భవద్దయఁగాంచిమించియా
యాదివిజేంద్రవంద్య పద ♦ మందిరవాణిని వాగ్విశుద్ధికై
మోదముతోనహర్నిశము ♦ మ్రొక్కి నుతించెద శౌరి శ్రీహరీ. 6

ఉ. పిన్నటనాటఁగోలెఁ గడుఁ ♦ బ్రేమముతోడుతఁ బెంచి బుద్ధిసం
పన్నతమీఱ విద్యలన ♦ పారకృపం జదివింపఁ జేసి వి
ద్వన్నుతిఁగన్ననాదు తలి ♦ దండ్రుల శేషగిరీంద్రు రామమాం
బన్నుతియింతు డెందమున ♦ భక్తి నజస్రము శౌరి శ్రీహరీ. 7

ఉ. శ్రీరమణీ వసుంధరలు సెజ్జను ♦ బజ్జను జేరి భక్తి నౌ
య్యారము మీఱఁగాదమ ♦ కరాబ్జములన్ జరణాంబుజంబులన్,
సారెకునొత్తుచుండ ఫణిశయ్య ♦ పయింబవళించి తన్మహో
దారసుఖాబ్ధినోలగొను ♦ దైవమ! ప్రోవుము శౌరి శ్రీహరీ. 8

చ. సరసవచోనికాయ, శుభ ♦ సంగత భాస్వరదివ్యకాయ, ని
ర్జరముని భాగధేయ, సుర ♦ చారణకిన్నరసాధ్యగేయ, భూ
తరుచిరమాయ, భక్తసము ♦ దాయవిధేయ, దురంతకిల్బిషో
త్కరఫణివైనతేయ, నిర ♦ తంబు ప్రణామము శౌరి శ్రీహరీ. 9

చ. తొలుబలుకుల్హరించిమును ♦ దుర్మదచిత్తుఁడు సోమకాఖ్యుఁడా
జలనిధిఁజొచ్చిడాఁగ వెసం ♦ బెను వాలుగవై యెదిర్చియ
ఖిలమునిముచ్చుఁగూల్చి త్రిజ ♦ గంబులు మెచ్చఁగఁ దెచ్చియీవెపా
క్కిలిపసికూనకున్ శ్రుతులు ♦ కేశవమాధవ శౌరి శ్రీహరీ. 10

చ. సురనికరంబు దానవుల ♦ సొంపుగఁగూడి సుధాభిలాషమం
దరగిరిఁగవ్వమున్ బాడవు ♦ త్రాడుగ శేషునిఁ జేసి త్రచ్చఁ ద
ద్గిరిజలరాశిమున్గఁ గడు ♦ దీనత వేడిన నెత్తవే భళీ
పరివృఢమూర్తివై యమర ♦ వంద్యపదాంబుజ శౌరి శ్రీహరీ 11

చ. అరయఁగ సర్వలోకముల ♦ కంకిలిచెంద హిరణ్యనేత్రుఁడి
ద్ధరణినిజుట్టఁజుట్టి యతి ♦ దర్పమెలర్ప రసాతలంబునం
జొరఁ గిటిరూపుఁదాల్చి యతి ♦ శూరత వానివధించి పూర్వపుం
గరణినిధాత్రిఁగొమ్మునకొనఁ ♦ గ్రమ్మరనిల్పవె శౌరి శ్రీహరీ. 12

చ. హరిగిరి విశ్వరూపుఁడని ♦ యాడెదవెప్పుడు నేఁడియీస్తభాం
తరమున నున్న కంబమునఁ ♦ దప్పక చూపుము లేకయున్న నిన్
బొరిగొనువాఁడనంచు సుతు ♦ నొప్పియొనర్పఁగ దైత్యువక్షమున్
నరహరివై పగుల్పవె జ ♦ నంబు నుతింపఁగ శౌరి శ్రీహరీ. 13

చ. బలి తన బాహువీర్యమునఁ ♦ బట్టి దిగీశులఁ గొట్టి నాకము
న్నలమున నాక్రమింప సుర ♦ సంఘము లెల్ల భయంబుఁ జెందినన్
వలగొని వేడినన్ వటుఁగ ♦ నై త్రిజగంబుల మించుచున్ రసా
తలమున వాని మెట్టి జన ♦ తాస్తుతి నందవె శౌరి శ్రీహరీ. 14

చ. ఖర దశకంఠ విక్రమవి ♦ కర్తనవర్తనుఁ గార్తవీర్యునిం
బొరిగొనవే? దురంబునన ♦ మోఘముగా భృగురామమూర్తివై
యిరువదియొక్కమార్లు ధర ♦ నీశులవ్రచ్చి కుఠారధారలన్
స్థిరతరభక్తితోడఁ బిత్రు ♦ తృప్తియొనర్పవె శౌరి శ్రీహరీ. 15

ఉ. పావకనేత్రువిల్విఱిచి ♦ పావని జానకిఁ బెండ్లియాడి ర
క్షోవిభుచేత నప్పడతిఁ ♦ గోల్పడి వెల్వడి వాలిఁ జంపి సు
గ్రీవునిఁ గూడి సేతువొన ♦ రించి యహో! రఘురామమూర్తివై
రావణుఁ బుత్రమిత్రుల ధరం ♦ బడఁ గూల్పవె శౌరి శ్రీహరీ. 16

చ. చలము బలంబు నెక్కొనఁగ ♦ శౌర్యవిలంబుఁ బ్రలంబునొక్కట
న్నలనవధించి నాగటిని ♦ నాగపురంబుఁ బెకల్ప వీఁకతోఁ
గలఁగి భయాతిరేకులయి ♦ కౌరవులెల్లరు వేడిన న్గృపా
విలసితదృష్టితోడఁగన ♦ వే? బలరూపున శౌరి శ్రీహరీ. 17

ఉ. కంతునిబారికిం దనుజ ♦ కాంతలవశ్యలఁ గానొనర్చి త
త్కాంతులఁ గీటడంపఁ గఱ ♦ కంతుని కంటికడింది మంటలో
నెంతయుఁ ద్రోయవే విబుధు ♦ లెల్లరు మెచ్చఁగ బుద్ధరూపునం
గంతునిగన్నతండ్రిముర ♦ ఘస్మర శ్రీకర శౌరి శ్రీహరీ. 18

చ. కలియుగమందధర్మ్ములయి ♦ కర్మములన్విడి సత్యదూరులై
వెలసిన మ్లేచ్ఛజాతులను ♦ బీఁచమడంప శితాసిఁ దాల్చి మే
ల్వాలితురగంబునెక్కియవ ♦ లీలను గూల్చి కల్కిమూర్తివై
నిలుపవె ధర్మము న్మృగుడ ♦ నీరజలోచన శౌరి శ్రీహరీ. 19

చ. వరజనిత పరిభావమున ♦ వధ్యుఁడుగాని దశాస్యుచేత సం
గరమున నోడి భీతిఁ బరి ♦ కంపితులై సురలెల్ల బోటికి నీ
శరణము వేఁడినన్మనము ♦ జాలికొనన్, దశకంఠుఁద్రుంపఁదా
శరథివిగావె, దేవతలు ♦ సంతసమొందఁగ శౌరి శ్రీహరీ. 20

చ. తనఘనకాయమున్ భయద ♦ దంష్ట్రిలు విస్ఫురితదీర్ఘజిహ్వయొ
ప్పనదనిశాటి యొత్తెదుట ♦ వచ్చుచునున్న ద్రుంచుమంచు ని
న్ననిచిన వేగ విల్లుగొని ♦ పాపపుఁదాటకి నొక్కకోలచే
తనె పడనేసి మానికి ము ♦ దంబొనరింపవె శౌరి శ్రీహరీ. 21

చ. ఎదురుగఁబోరుటొప్పదని ♦ యెంచి సురారులు రక్తమాంసముల్
జదలనెయుండి మౌనిమఖ ♦ శాలపయిం గురియంగఁజూచి స
మ్మదమున విల్లుగైకొనియ ♦ మోఘపరాక్రమమొప్ప వారలం
గదిసి వధించి జన్నమును ♦ గావవె వేగమె శౌరి శ్రీహరీ. 22

ఉ. శంకరుచాపమెక్కిడఁగ ♦ సత్త్వముచాలక రాజ బృందముల్
బింకముఁదక్కి రిచ్చనడి ♦ జేలతనంబునఁబోవ నీవు ని
శ్శంకతఁజేరి విల్లుగొని ♦ చయ్యనభగ్నమొనర్చఁజూచి యే
ణాంకముఖిన్విదేహుఁడుప ♦ యామమొనర్చఁడె శౌరి శ్రీహరీ. 23

ఉ. భీమపరాక్రమస్ఫురణఁ ♦ బెక్కునృపాలురఁదుంచినట్టి నే
రాముఁడఁగాని నాయెదుట ♦ రాములుగీములనంగనుండి రే
యీమహి ? నన్నభార్గవుని ♦ హెచ్చునడంపఁగ వింటితోడఁ ద
ద్ధామముఁగొంచు వింధ్యగిరి ♦ తాపసిఁజేయవె శౌరి శ్రీహరీ. 24

చ. మునునృపుఁడిచ్చినట్టివర ♦ ముల్గొనఁగోరిన కైకకోర్కెఁదీ
ర్పను జనకాజ్ఞ నీవటు ధ ♦ రాసుత లక్ష్మణుఁడంటిరాఁగఁ గా
వను బదునాలుగేఁడులు జ ♦ నంబులు మెచ్చ వసించి దైత్యబా
ధనుదొలఁగించి తాపసము ♦ దంబొనరింపవె శౌరి శ్రీహరీ; 25

చ. వనముపురంబు, భక్తిఫల ♦ పర్ణము, లుర్వర సెజ్జ, పక్షిరా
ధ్వని జయతూర్యముల్, బలము ♦ తాపసవర్గము, వల్కలంబులుం
గనకమయాంబరంబులు, గఁ ♦ గాంచి మెలంగిననిన్ను రాజ ల
క్షణములు వీడవయ్యె, విధి ♦ కల్పనమెట్టిదొ శౌరి శ్రీహరీ. 26

ఉ. పొల్పుగమేడలం దలిరు ♦ బోడులు నొల్వఁగ హంసతూలికా
తల్పములందునిద్రఁగను ♦ దైవమ! నాఁడు శైల కందరా
నల్పశిలాతలంబుల ను ♦ హాశ్రిత నోచ్చ్పరఁటినోస్కృపా
కల్ప! సుఖంబుదుఃఖ మొక ♦ కైవడిఁ జూపవొ? శౌరి శ్రీహరీ. 27

చ. అవనిజఁగూడి నీవు వన ♦ మందు వసింపఁగ నాఁటి పైఁట వా
యువశమునం దొలంగఁగ న ♦ యుక్తమతిస్సమంచు నెంచి ము
క్కువఁ జనుముక్కునొక్కనొక ♦ కుత్సితకాకముఁ జూచి పైద్రృణం
బె వయిచి కావు కావుమని ♦ పింపనె [illegible] శౌరి శ్రీహరీ. 28

చ. అమలమహాపతివ్రత య ♦ హల్య ప్రమాదము నొంది భర్తృశా
పమున శిలాస్వరూపయయి ♦ బంధురకానసమందునుండ నీ
వమరహితార్థమై యచటి ♦ కల్లన చేగిన నీదు పాదధూ
ళి మలసి జాతి నాఁతి నవ ♦ లీలనొనర్పదె శౌరి శ్రీహరీ. 29

చ. జనకజఁ గొంచు రావణుఁడు ♦ చయ్యన లంకకుఁ జేరఁబోవు చోఁ
గని తనమిత్రుకోడలని ♦ కాదె జటాయువు వైరితోడఁ బో
రొనరిచి రెక్కలూడ్పఁబడి ♦ యుర్విని గూలి తదీయవార్త ము
న్మును వినిపించి గంతుగొన ♦ ముక్తినొసంగితి శౌరి శ్రీహరీ. 30

చ. పసితనమందె భాస్కరుని ♦ బంటని పట్టఁగ మింటికేగి పెం
పెసఁగెడునట్టిసాగరము ♦ నెంతయుఁ బూవులతోట కాల్వబో
లె సరగ దాఁటి మెవ్వఁడవ ♦ లీలమెలంగెనో యట్టిధీరు శ
ర్వ సదపరావతారుఁ గపి ♦ బంటుగ నేలవె శౌరి శ్రీహరీ. 31

ఉ. అగ్రహవృత్తిఁ దమ్ముని మ ♦ హాద్రిగుహావళి పాలొనర్చి య
త్యుగ్రతఁ జేర్చు నిందసుతు ♦ నొక్కశరంబునఁ గూల్చి సుగ్రహా
నుగ్రహము ల్బయల్పడ న ♦ నూనకృపన్ రవిసూను నేలికా
జాగ్రణి! పట్టభద్రునిగ ♦ నాతనిఁ జేయవె శౌరి శ్రీహరీ. 32

చ. జలములపై వఁగా మునుఁగు ♦ శైలములెక్కడ? తేలుటెడ? చం
చలకపిసేన లెక్కడ? ల ♦ సత్తరసేతువు గట్టుటెడ? ని
మ్నలబహుయోజనాయత స ♦ ముద్రమ దెక్కడ? యొక్కకోలఁ భీ
తిలి ప్రణమిల్లు టెక్కడ? త్వదీయమహత్త్వమె శౌరి శ్రీహరీ 33

చ. దనుజుఁడు శాత్రవుండని య ♦ దల్చక నీశరణంబుఁ గోర నె
మ్మనమున సంతసంబున ర ♦ మావర ప్రోవఁగలేదె యావిభీ
షణు నతిభక్తియుక్తు నను ♦ జన్మునిగా శరణాగతార్థర
క్షణబిరుదంబు నీకుఁదగుఁ ♦ గాదె జగంబుల శౌరి శ్రీహరీ. 34

ఉ. భూరిభుజాబలోద్యమునుఁ ♦ బూని సబాంధవపుత్త్రమిత్త్రవి
స్ఫారదశాస్యకాననము ♦ శాతశరావళి దావపావకో
దారశిఖాపరంపరలఁ ♦ దాఁకినమూలముగాఁగఁ ద్రెళ్ళవే
వేరచియించి దేవతల ♦ భీతినడంపవె? శౌరి శ్రీహరీ. 35

చ. భరతుఁడు చిన్నతమ్ముఁడిరు ♦ ప్రక్కల వీవఁగ వీవనల్ వనే
చరపతి కొల్వ, నంకమున ♦ జానకి నిల్వ సుమిత్రపుత్త్రుఁడుం
గరమునఁ బూనఛత్త్రముర ♦ గాడుపుబిడ్డను పదంబులొత్త, రా
జ్యరమ వహించు నీహొయలు ♦ హా మహనీయము శౌరి శ్రీహరీ 36

చ. అవెకనుమయ్య నీవుచతు ♦ రాస్య విధాతపు సర్వమంగళా
స్పద శివమూర్తిపుజ్వలర ♦ సారమణోప్రియ గోపరూపం
చెదఁదలపోసి కాఁడెబుధు ♦ లెంతు త్రిమూర్తివిలాసకేశవా
భిధునిగనిన్ను నెల్లపుడు ♦ వేడుకతో మతి శౌరి శ్రీహరీ. 37

చ. ధరణిభరంబువాపుమని ♦ తద్దయుబ్రహ్మ నుతింప, నోరమా
వర ! వసుదేవదేవకులఁ ♦ వాంఛఁదీర్పఁగ నుద్భవించి స
త్వరముగఁ గంసుఁగూల్చితలి ♦ దండ్రిపారముదంబునొందఁగాఁ
జెఱవిడిపించి వారినిలు ♦ సేర్పవె నేర్పున శౌరి శ్రీహరీ. 38

ఉ. బంగరుతొట్టిలోనఁ బసి ♦ బాలుఁడవై నిదురించుచుండ దై
త్యాంగన నిన్నుఁ జంపుటకు ♦ నైవిషదుగ్ధము లీయవచ్చిన
న్దొంగనుబట్టు దొంగవలెఁ ♦ దొయ్యలిప్రాణముఁ జన్నుపాలతో
డంగబళించి మోక్షము గ ♦ డంగియొసంగవె శౌరి శ్రీహరీ. 39

చ. నెలఁతలు బూచివచ్చెశయ ♦ నింపుమటంచు దలింపఁ జిన్నిన
వ్వొలయఁగఁగన్ను మోడ్చుతఱి ♦ నొయ్యన జేరఁగ బండిరక్కసుం
డలుకనుజూచి బూఁచినిజ ♦ మాయెనటంచుఁ బదాంబుజంబునం
దలఁగఁగఁద్రోచిపుచ్చవె కృ ♦ తాంతుని పీటికి శౌరి శ్రీహరీ. 40

ఉ. అంకముఁజేర్చి చన్నుడిపి ♦ యాఁదలమూర్కొని ముంచుమమ్ము మ
న్నంకకునెత్తఁబోవఁజెయి ♦ నాగక భారముదోఁచి డింప ని
శ్శంకతఁబొంచి నిన్నుఁబెలు ♦ చన్నుడిగాఁడు ఘురక్కసుండు ప్రే
వంకకుఁగొంచుఁబోవ మెడఁ ♦ బట్టివధింపవె శౌరి శ్రీహరీ. 41

ఉ. వెన్నఁడమన్నదింటివని ♦ వింటిహలాయుధు చేనిజంబెమా
యన్నయబద్ధమాడెనది ♦ యమ్మరొ నమ్మకు మేది జూపు నో
రన్ననిజంబుఁజెప్పఁగ ని ♦ జాస్యము చెచ్చెర విచ్చి చూపవే
యన్నిజగంబులుంగడుపు ♦ నందు యశోదకు శౌరి శ్రీహరీ. 42

చ. వరయమునానదీజల ని ♦ వాసమొనర్చెడు కాళియాహి శే
ఖరముఖ కాలకూటశిఖిఁ ♦ గాఁగిన నీముఁ గ్రోలి దేహముల్
మఱచినగోపబాలురని ♦ పూఁదముఁ జిల్కిచి పాపఱేని పె
న్నిరమునఁ దత్తనన్నలిపి ♦ సిరధిఁ జేర్చవె శౌరి శ్రీహరీ. 43

ఉ. దొంగిలెఁబాలు మీఁగడలు ♦ దుఃకొని నీకొమరుండఁటంచుఁ గో
పాంగనలెల్ల మొఱ్ఱలిడ ♦ నంత యశోదసహింపలేక ని
న్నంగొని ఱోటఁగట్టినఁగ ♦ నుంగొని మద్దులపొంతకేగి మ
ల్లం గదలించికూల్చె బ ♦ లంబునుతింపఁగ శౌరి శ్రీహరీ. 44

చ. తనమణిసంగ్రహించుకొని ♦ తమ్మునిఁజంపెనటన్ననింపఁదీ
ర్చనె వనికేగి జాడలను ♦ బట్టి గుహాంజొరఁబాఱ జాంబవం
తునీవనిలోనఁగెల్చి మణి ♦ తో రమణీమణిఁ గాన్కనొందస
త్యనుగనుతండ్రికీవె మణి ♦ నందఱు మెచ్చఁగ శౌరి శ్రీహరీ. 45

చ. నలువభవన్మహత్త్వముఁగ ♦ నంగను లేఁగలఁ గొల్లపిల్లవా
రలఁగుహలోనడాచినఁ ♦ గ్రన్ననినీవు తదీయరూపచే
ష్టలఁజరియించి గోవ్రజము ♦ సంతసపెట్టుచునున్న నిన్నులోఁ
దెలిసి నుతింపఁగా సుతమ ♦ తింగృపఁజూడవె శౌరి శ్రీహరీ. 46

చ. వెరవుననందనోపవన ♦ వీధిని వేడ్కఁజరించి దేవతా
తరువుఁబెకల్చి ముచ్చిలఁగ ♦ ధర్మమె నీకని యింద్రుఁడల్గఁగా
దురమున వానిగంపడఁచి ♦ దోర్బల మొప్పఁగఁ బారిజాతము
న్సరగున దెచ్చియీవెకరు ♦ ణాఖినిసత్యకు శౌరి శ్రీహరీ. 47

చ కటఁగిపదాబ్జువేలన్నప ♦ కన్యలఁ బెండిలియాడి వేడుక
ల్పొసఁగ మెసలండెటులఁ ♦ బోఁడిమినొక్కటఁగూడెనంచు ని
న్నొడఁగనవచ్చినం గలహ ♦ భోజనుశంకఁదొలంగఁబెట్టియె
ల్లెడఁగలఁడన్న పల్కులు ఫ ♦ లింపఁగఁ జేయవె? శౌరి శ్రీహరీ 48

చ. వనమున నొక్కరేయి దవవ ♦ హ్నిశిఖల్వడిఁ జుట్టుముట్ట భీ
తిని నినుఁగాంచి గోపకులు ♦ దీనజనావన! కావవే హరీ
యనిపలుమాఱు కుయ్యిడ ద ♦ వానలకీలలఁ గ్రోలి గోపబా
ధను దొలఁగింపలేదె నను ♦ దారపరాక్రమ! శౌరి! శ్రీహరీ 49

చ. అలద్రుపదాత్మజాతను స ♦ భాంతరమందు వివస్త్రఁ జేయఁగాఁ
దలఁచినధార్తరాష్ట్రులకె ♦ దఱి నెఱిఁగయ్యెడు మాడ్కి ద్రౌపదీ
లలనతలంపు చొప్పువి ♦ లాసమెఱుప్ప ననేకవస్త్రసం
కలితనుగా నొనర్చియను ♦ కంపను జూపవె శౌరి శ్రీహరీ. 50

చ. చిఱుతుకలాఁకటిం దగిలి ♦ చేడ్పడియుండఁగఁ జూడలేక త
త్తరపడి యేగుదెంచి నిజ ♦ దారవిపద్దశఁ దెల్పఁ బంపి నం
జిరతరభక్తిఁ జేరినకు ♦ చేలుని నీచెలికానిఁ బ్రోవవే
సిరులిడి యట్లనన్గరుణ ♦ చేఁగని చేకొను శౌరి శ్రీహరీ. 51

ఉ. నీసుతుఁ డబ్జయోని యను ♦ నిం బరమాయువులిచ్చి బ్రీతితో
నీసతియిందిరారమణి ♦ నిచ్చలు గూర్చును నూనసంపదల్
నీసుతమిన్ను వాఁక యతి ♦ నిర్మలతన్ సమకూర్చు నెంతయుఁ
నీసరివేల్పు లేఁడుచట ♦ నిక్కము నమ్మితి శౌరి శ్రీహరీ. 52

చ. అనయము వేడుచుంటి శర ♦ దభ్రవినిర్మలకీర్తిసాంద్ర! నీ
మనమున జాలిపుట్టమి ర ♦ మాపతి నాదురదృష్టమెట్టిదో!
ఘనులకు నార్తరక్షణము ♦ కర్జమటందురు గాన నాపయిం
గనికరముంచి ప్రోవుఘన ♦ కార్యమె నీకిది? శౌరి శ్రీహరీ. 53

ఉ. ఎవ్వని బొడ్డు సృష్టియొన ♦ రించెడుధాతకుఁ దల్లియయ్యెనో
యెవ్వని కన్నుదోయి చెలు ♦ వెన్నఁగ రేయుఁబవళ్లు సేయునో
యెవ్వని పాదమందుఁ జద ♦ లేఱు జనించి యఘంబడంచునో
యవ్వనజాక్షునిన్ నినుని ♦ రంతర మెంచెద శౌరి శ్రీహరీ. 54

ఉ. ఏకరుణాలవాలుఁడు క ♦ రీంద్రుని దుఃఖముఁ బాపి కాచెనో
యేకమలాసనాదినుతుఁ ♦ డేలెనొ వార్షదిమానమూర్తి లో
నేకమలాయతాక్షుఁ డసు ♦ రేంద్ర తనూజుని పల్కు నిల్పెనో
యాకమలామనోహరుఁ డ ♦ నైననుఁ బ్రోవవె శౌరి శ్రీహరీ. 55

ఉ. చేసెద నీపదాంబురుహ ♦ చింతనము న్హృదయాంతరంబునం
ద్రోసెద సర్వసౌఖ్యములు ♦ తుచ్ఛములంచుఁ దలంచి మాటికిన్
రోసెద నీమహత్త్వము నె ♦ ఱుంగఁ బురాణకథా ప్రపంచముం
బాసెదఁ బాపపుంజమును ♦ ప్రార్థనసల్పుచు శౌరి శ్రీహరీ. 56

చ. కరి మకరంబుచే మిగుల ♦ గాసిలి పోరొసరింపలేక నీ
చరణసరోజము ల్మదిని ♦ జాల భజించుచునున్నఁ జేరస
త్వరముగ భూరిచక్రహతి ♦ వారిచరంబును ద్రుంచి యాదయా
పర కరిరాజు దుఃఖమును ♦ బాపితిగా మును శౌరి శ్రీహరీ. 57

ఉ. ఎన్నఁడు ద్రుంచివైచెదవొ ♦ యేనొనరించిన పాపసంచయం
బెన్నఁడు చేర్తువో భవద ♦ హీనపదంబునఁ బ్రేమతోడ నీ
వెన్నఁడు కూర్తువో మది న ♦ భీష్టము లెల్లను వేగిరించి నీ
వెన్నఁడు కానుపించెదవొ ♦ యీశ్వరసమ్మతి శౌరి శ్రీహరీ. 58

చ. పరులకు దేహమమ్మి ధర ♦ పైనిగుటుంబభరంబుఁ దీర్ప సం
సరణపయోధిలో మునిఁగి ♦ స్వామి! భవత్స్మరణంబొనర్పను
స్థిరమతిలేకనే గడిపి ♦ తింజిరకాలము వ్యర్థపుచ్చియా
వరమునఁ జూచి నీదరికిఁ ♦ దారిచి ప్రోవవె శౌరి శ్రీహరీ. 59

ఉ. ఎవ్వఁడు క్రీడలాడుటకు ♦ నీజగదండము బొమ్మరిల్లుగా
నివ్వటిలంగఁ జేసి యట ♦ నేర్పునఁ బ్రాణుల బొమ్మలట్లు తే
నవ్వదలిర్పఁ గూర్చుచుఁ ద ♦ నర్పుచుఁ జిమ్ముచుఁ బ్రొద్దుపుచ్చునా
మవ్వపువేల్పవీవ యని ♦ మాటికిఁ గొల్చెద శౌరి శ్రీహరీ. 60

చ. సతతము నమ్మియుంటి ననుఁ ♦ జల్లనిచూపులఁ జూడుమంటినా
గతియిఁక నీవటంటిఁ ద్రిజ ♦ గంబుల నీసరి లేరటంచుఁ బం
డితులు వచింపవింటిఁ గమ ♦ నీయభవచ్చరితంబుఁ గంటి సం
తతము స్మరించుచుంటిఁ గృపఁ ♦ జాల్పఁగయుంటివి శౌరి శ్రీహరీ. 61

చ. ధరయనుతొట్టెకుఁ దిశలె ♦ త్రాళులుగాఁ దగిలించి దానిలోఁ
బెరిమను జీవరాశియను ♦ బిడ్డలఁ జేరిచి వారికక్షిగో
చరముగ సభ్రమున్నవుల ♦ చాందిని యందు రవీందులన్న పా
దరసపు బుడ్లఁగట్టితి గ ♦ దా ముదమందఁగ శౌరి శ్రీహరీ. 62

చ. ఎఱిఁగి యెఱుంగకో దురిత ♦ మేనొనరించితిఁ దప్పసైపుమో
పరమ దయాంతరంగ! సుతు ♦ పైఁబగఁబూనునె తండ్రియెచ్చట
న్గరుణను గాచుఁగాని కల ♦ కాలము నీవలెఁ గోపగించు నే
యరమరమాని యేలుమిఁక ♦ నంపజవాహన శౌరి శ్రీహరీ. 63

చ. కరతలమందు మేల్మురళి, ♦ కౌస్తుభరత్న మురంబునందు, సుం
దరశిఖిపింఛము న్శిరము ♦ నందుఁ గటిస్థలియందుఁ గాంచనాం
బరమును, లేతనవ్వుముఖ ♦ పద్మమునం, దం[illegible]మం
దిరఫణిశయ్య సత్త్వమిలు ♦ నిన్నుస్మరించెద శౌరి శ్రీహరీ. 64

చ. అరుదవుఁగాదె మాధవుఁడ ♦ నై మధుసైరముసల్పినావు సుం
దరవనమాలివయ్యును స ♦ నాతనమున్గలితాగమాంతసం
చరణమొనర్చినాఁడవు పి ♦ చారణసేయఁగఁ గృష్ణమూర్తివ
య్యురహి శ్రితార్జునస్థితిని ♦ యొప్పితి విద్ధర శౌరి శ్రీహరీ. 65

ఉ. నీవు మహామహుండవని ♦ నీవొనరించిన సృష్టిచెప్పెడున్
నీవు దయామయుండవని ♦ నీయవతారములెల్లఁ జాటెడున్
నీవు పరాత్పరుండవని ని ♦ క్కముగా శ్రుతులెల్లఁ బల్కెడు
న్దేవ మహేశవేత్త విను ♦ తింపఁగనేర్తునె? శౌరి శ్రీహరీ. 66

చ. సలుపఁగలేదు యాత్రలను. ♦ సత్యముఁ బల్కఁగలేదు నిష్ఠయు
న్గలుగదు, దానధర్మములో ♦ సల్పఁగలేదు, జితేంద్రియుండనై
కొలువఁగలేదు నిన్నుమది, ♦ గోపరిపాలన! యెట్టుకాచెదో
తెలియదు నిన్నునమ్మితిని ♦ దీనదయాపర శౌరి శ్రీహరీ. 67

చ. చలమిటుమాని తప్పులను ♦ సైచి భవత్పద మందుఁజేర్చి సొం
పలరఁ గృతార్థుఁజేయుమని ♦ యర్మిలి మ్రొక్కినఁ జేరరావు ని
న్జెలువుగ భక్తిరజ్జువుల ♦ చేతబిగించి హృదబ్జసీమ యం
దలమినిఁ గట్టివైచెదనిఁ ♦ కెక్కడికేగెదా! శౌరి శ్రీహరీ. 68

ఉ. మిక్కిలి యంతరాయులు స ♦ మేతముగా ననుఁజుక్కువెట్ట నేఁ
జిక్కితి నీపదాంబుజములఁ జిక్క ♦ ములోఁబడు పక్షిపోల్కి, ని
న్నొక్కనిమేషమైన ♦ మదినుంచి భజింపఁగ నోచనైతి నా
కెక్కడి సుస్వతంత్రమిఁక ♦ నెక్కడి మోక్షము శౌరి శ్రీహరీ. 69

చ. నిరతము ధర్మవర్తనల నేర్చి ♦ భరింప గురుండవై మహా
కరుణ నభీష్టసిద్ధుల స ♦ తంబొసగూర్చి పెంపఁదల్లివై
దొరకొను నిక్కష్టములఁ ♦ దోరపుఁ బ్రేమముఁజూపఁ దండ్రివై
స్థిరముగ నీవునాప్తుఁడయ ♦ సీమను సేరుము శౌరి శ్రీహరీ. 70

చ. కలనని విందునెల్లెడలఁ ♦ గన్నుల కెక్కఁడఁగాన గావు నేఁ
గలుషిసటంచునో? కలియు ♦ గంబనియో నినుఁ గొల్వనైతినో?
పొలుపుగ నింత క్రోధమెపుఁ ♦ బూనుట కేమి యొనర్చినాఁడ, నీ
లలిత కృపావలోకనము ♦ లంగని కావుము శౌరి శ్రీహరీ. 71

చ. అగణితమైన మాయతెర ♦ యడ్డల సూర్యశశాంక దీపము
ల్దగ వెలిఁగించి నీచతుర ♦ తామహిమంబున సూత్రధారివై
జగమను రంగమందు జన ♦ సంఘము బొమ్మలు గానొనర్చియా
డఁగ నొనరింతువీ వెచట ♦ డాగియొ వింతగ శౌరి శ్రీహరీ. 72

ఉ. కుక్షిని జాండపంక్తులోన ♦ గూర్చి తదంతరవర్తివై సదా
పక్షము మాని ప్రాణులను ♦ బాలనఁ జేసెదు నిన్ను దేవ! నా
పక్షముఁబూని ప్రోవుమని ♦ పల్కితి వెఱ్ఱితనంబుచే జగ
ద్రక్షక నీదభారమిఁక ♦ రక్షకు శిక్షకు శౌరి శ్రీహరీ. 73

చ. కరగతమయ్యె శంఖమెదఁ ♦ గౌస్తుభహారముమీఁ దొఁగాంచనాం
బరము రహించె మేనను ర ♦ మాసతి వక్షమునందు నిల్చె నీ
కరయఁగ నేపదార్థము స ♦ మర్పణఁ జేయుదు నాదుడెందము
న్నిరతము నిన్నుఁ గొల్వనిదె ♦ నీదరిఁ జేర్చెద శౌరి శ్రీహరీ. 74

చ. అనవరతంబు నిన్గొలుచు ♦ నట్టిమహాత్ముల కల్మియెల్లఁ గ్రి
న్ననహరియింతు, వెన్నఁగ మ ♦ నంబున నిట్లు స్మరియింపనట్టిదు
ర్జనులకు నెల్లసంపదలొ ♦ సంగుదు, వద్దిర! నీచరిత్రమెం
తని కొనియాడనేర్తు మునిసి ♦ తాంబురుహేక్షణ! శౌరి శ్రీహరీ. 75

చ. హరి మురవైరి కేశవ య ♦ నంత! జనార్దన! చక్రపాణి! శ్రీ
కర! నరసింహ! శార్ఙ్గధర ♦ కాంచనచేల! ముకుంద! దైత్యసం
హరణ! సరోజనేత్ర! పర ♦ మాత్మ! త్రివిక్రమ! వాసుదేవ! శం
కరసఖ! కృష్ణ! మాధవ ఖ ♦ గాధిపవాహన! శౌరి! శ్రీహరీ. 76

చ. పగఁగొని కావవే తొలుత ♦ భక్తులనెందఱినో మహాత్మ! యా
యనుపమసత్కృపాతిశయ ♦ మంతయు నాయెడ లేకపోయెఁ గా
దనియెడువారులేరు భవ ♦ దాజ్ఞకు నేమనువాఁడ నన్నుఁ జ
య్యనఁగను దీనమానవ స ♦ మాదరబుద్ధిని శౌరి శ్రీహరీ. 77

ఉ. ఎన్నఁడు పాపకార్యముల ♦ నేనొనరింపనటంచు నమ్మికల్
మున్నొనరించి నామనము ♦ మోసము జేసెడుఁ దొంటిరీతి న
న్నన్నయిదేమొ! నీదు మహి ♦ మాతిశయంబున దానిదౌష్ట్యముల్
గ్రన్నన నీవుమాన్పవలె ♦ నాకదిశక్యమె? శౌరి శ్రీహరీ. 78

ఉ. ఏటికిలేనిపోనిభ్రమ ♦ నెంతయుఁ గోరఁగ భాగ్యభోగ్యముల్?
కూటికిగుడ్డకుంగొదువఁ ♦ గూర్పకయేలినఁ జాలు, దేహమే
నాటికినైనఁ గాటఁబడి ♦ నాశమునొందకపోదు సుమ్మి, ము
మ్మాటికినమ్మియుంటినిదె ♦ మానసవీథిని శౌరి శ్రీహరీ. 79

చ. మరణముగల్గువేళ నను ♦ మాటికి రోగము లంటనీక సు
స్థిరమతిఁగానొనర్చి భవ ♦ దీయపదాంబుజ చింతనామృతం
బిరవుగఁ గ్రోలనిచ్చి సుఖ ♦ యింపఁగనీ పదమందుఁ జేర్చి నా
దురితము లన్నియుం దొలఁగఁ ♦ ద్రోచియధోక్షజ శౌరి శ్రీహరీ 80

చ. పొలుపుగ మానవుండు తొలి ♦ పుట్టిన నెంతకుఁ బెట్టిపుట్టెనో
యిలఁదనకంతెగాక మఱి ♦ యెక్కుడు రమ్మనరాదు పొమ్మనం
దలఁగదు తథ్యమారయ వృ ♦ థా. మనుజాధిపులంభజించిన
న్గలుగునె భాగ్యభోగ్యముల ♦ నంతసుఖంబులు శౌరి శ్రీహరీ. 81

చ. వలమురిదాలుపుం, బులుఁగు ♦ వారువమెక్కెడిరౌతు, వెన్ననిం
జిలువలరేని సెజ్జపయిఁ ♦ జేరి పరుండెడుపోఁడిఁ జిన్ని న
వ్వులుగలవేల్పు, హొంబసిడి ♦ పుట్టముఁగట్టిన యట్టిదిట్ట, వే
ల్పులవలపింపుమేటి, నినుఁ ♦ దద్దయు నెన్నెద శౌరి శ్రీహరీ. 82

ఉ. ఏగతి సారహీనమగు ♦ నిబ్భవసాగర మీదనేర్తునే? నే
నేగతి నింద్రియంబుల జ ♦ యించి వశంబుగఁ జేయనేర్తు? నిం
కేగతి నిశ్చలత్వము న ♦ హింపఁగ నామదిఁ గూర్పనేర్తు? నీ
వేగతినాకు నన్నిటికి ♦ నీశ్వర నమ్మితి శౌరి శ్రీహరీ. 83

చ. వనరుహనాభ, పద్మభవ ♦ వాసవవంద్య, ముకుంద, నందనం
దన, ఫణిరాజతల్ప, ముర ♦ దానవభంజన, రామ, సజ్జనా
వన, కరిరాణ్ణిధాన, భవ ♦ బంధవిమోచన, పుండరీక లో
చన, కరుణానదీన, యఘ ♦ సంచయశోషణ, శౌరి శ్రీహరీ. 84

చ. పుడమిని మానవుండనయి ♦ పుట్టియుఁ బుణ్యముఁ జేయనైతి సాం
పడర భవత్పదాబ్జములు ♦ నైన మదిందలఁపోయనైతి హా
జడమతినై విశేష కలు ♦ షంబులొనర్చితి శ్రీపతీ! ననుం
గడుదయఁజూడు మోహనమ ♦ కారుణికోత్తమ శౌరి శ్రీహరీ. 85

చ. నిలుకడలేదు నామనము ♦ నిన్నుభజించి సుఖించుభాగ్యముం
గలుగదు దేహమస్థిరము ♦ కానఁడు చూడ దయావిహీనుఁడే
ఖలుఁడను నజ్ఞుఁడన్బరమ ♦ కాముకుఁడన్నను నేమిసేయునో?
తలఁపఁగనీవె దిక్కు భయ ♦ దానమొసంగఁగ శౌరి శ్రీహరీ. 86

ఉ. కాయముఁబాయువేళ నల ♦ కాలుని దూతలు చుట్టువారఁగాఁ
బాయక ఘోరరోగములు ♦ పట్టియలంపఁగ నాలుబిడ్డలు
న్డాయుచునేడ్వఁబట్టుగ మ ♦ నంబునఁ జేర్కొననేనెనేమొ నీ
శ్రీయుతకావవే యిపుడె ♦ చేరిభజించెద శౌరి శ్రీహరీ. 87

ఉ. ప్రేమమునిూఱ భక్తజన ♦ విస్మృతదుష్కృత రోగముల్భవ
న్నామసుధారసౌషధము ♦ నన్వరియించి నిరంతరంబు మో
క్షామిత సౌఖ్యమిచ్చు సద ♦ యాత్మక వైద్యుఁడవీవ కావె యో
కామిత సత్ఫలప్రద! వి ♦ ఖండితదుష్కృత శౌరి శ్రీహరీ. 88

చ. జలనిధి ఇట్టముల్, సొబగు ♦ శయ్యఫణీంద్రము, దానివైరియే
సలలితమైన వాహనము, ♦ చంచల చిత్తలు భార్యలుం, గుమా
రులుపలుగాకులుం, గలిగి ♦ గ్రుమ్మరుచుందువు పెక్కుపోకలం
దలపఁగఁ జిత్రమూర్తివి గ ♦ దా నినుఁగొల్చెద శౌరి శ్రీహరీ. 89

చ. పసఁతులు కల్గిదంట్రులును ♦ బంధులు మిత్రులు పుత్రులురాజసు
ల్పదమిధనంబు సాధనములు ♦ భోగము యౌవనమానిగాసిరు
ల్గణుఁదిరమంచు దుర్జనులు ♦ గన్నులుగానరు విఱ్ఱవీఁగి యా
నమువునఁ గాకని న్గొలుతుఁ ♦ బాయనిభక్తిని శౌరి శ్రీహరీ. 90

ఉ. రావె! కటాక్షవీక్షణ ప ♦ రంపర లియ్యెడ రాజసంబుఁబో
సీవె; భవత్పదాంబుజ ము ♦ లెప్పుడుకొల్చెడు నన్నుఁ బ్రోవఁగా
రావె! మొరాలకింపవె? ప ♦ రాకిఁకమానవె? నాకు దిక్కు నీ
వే? వివరింపవేఁ యరయ ♦ నెంతటికార్యము! శౌరి శ్రీహరీ. 91

ఉ. ఎవ్వనిరూపు విశ్వమయి ♦ యెక్కడఁజూచినఁగాని తానెయౌ
నెవ్వనివర్తనంబు లొరు ♦ లెవ్వరెఱుంగనశక్యమౌ జగం
బెవ్వనిలో జనించినయది ♦ యెవ్వనిలో విలయంబునొందు ది
క్కెవ్వఁడు దీనమానవుల ♦ కీవెయతండవు శౌరి శ్రీహరీ. 92

చ. మనుజుఁడు జీర్ణవస్త్రమును ♦ మానివినూతన వస్త్రముల్ధరిం
చినగతిఁ దొంటిమేన్విడిచి ♦ జీవుఁడుకొండొకమేనుఁజెందు ధా
త్రినిది యెఱుంగకన్వఁడుశ ♦ రీరము శాశ్వతమంచునమ్మి ని
న్గనుఁగొనలేఁడొవాఁడు నర ♦ కంబునఁగూలును శౌరి శ్రీహరీ. 93

చ. పరమపదప్రదంబు వర ♦ పద్మహలాంకుశ చిహ్నితంబునై
పరఁగిన తావకీనపద ♦ పద్మయుగంబు మదీయచిత్తమం
దిరమున సుస్థిరంబుగ గ ♦ దించి భజింపఁగ నిమ్ము దేవ న
స్నరమరలేని ప్రేమనుసి ♦ తాంబుజలోచన శౌరి శ్రీహరీ 94

చ. నినుఁగనుఁగొన్న వే కనులు ♦ నీచరితంబులు విన్నవే చెవుల్,
నినువలగొన్నదే పదము ♦ నిన్నునుతించినదే రసజ్ఞ ని
న్ననువుగఁ బూజసల్పినదె ♦ హస్తము, నిన్ను స్మరించినట్టిదే
మనమని యెంచినిన్గొలుచు ♦ మర్త్యుఁడె మర్త్యుఁడు శౌరి శ్రీహరీ. 95

చ. దురితవిదూరుఁ జేయుబహు ♦ దుర్దశలైనను దూలఁజేయు సం
సరణపయోధినావయయి ♦ చక్కగ దాటఁగఁజేయుఁ గాల కిం
కరులను బాఱఁజేయు నధి ♦ కప్రమదంబు సుఖంబుఁజేయు, నీ
స్మరణము నామనోంబురుహ ♦ సద్మముఁ జేర్పుము శౌరి శ్రీహరీ 96

చ. బలమగు మోహపాశముల ♦ బద్ధులరై భవసాగరంబులో
పలఁబడి యీఁదలేక దరిఁ ♦ బట్టుటకై భవదీయభక్తియన్
విలసితనావ చేపడక ♦ వేసరియున్నచుఁ దేలుచుండు మ
ర్త్యులఁ గని భీతినొందునను ♦ దోఁప్రియుసుమాగతి శౌరి శ్రీహరీ 97

ఉ. ఎవ్వఁడు సర్వజీవముల ♦ కెంతయు భక్తి నొసంగి ప్రోచునో
యెవ్వఁడు ప్రాణులై వెలుఁగు ♦ నీసచరాచరమౌ జగంబునం
దెవ్వఁడు మూలకారణుఁడొ ♦ యెవ్వఁడ నంతుఁడనాథపోషకుం
డెవ్వఁడొ నాకు దిక్కు పర ♦ మేశ్వరుఁడాతఁడె శౌరి శ్రీహరీ. 98

ఉ. నీతిపథంబు వీడి యవి ♦ నీతులచెంతలఁ జేరినే మహా
పాతకజాతముల్ సలిపి ♦ భ్రష్టుఁడనైతిఁ ద్వదీయదివ్య ని
ర్హేతుక జాయమానకరు ♦ ణేక్షణ సంతతులఁ జూచి సన్నునో
ధాతను గన్నతండ్రి దయ ♦ దాఁచక ప్రోవవె శౌరి శ్రీహరీ 99

చ. కలుషమడంచువాని సిరి ♦ కాఁగిటనొప్పెడు వాని సద్గుణం
బులుగలవాని లోకముల ♦ బొజ్జనుదాల్చినవాని సేవకా
వళిఁ గృపఁజూచువాని బుధ ♦ వత్సలశీలము గల్గువాని ప్రే
తలకును మేలువానిఁ గని ♦ దానినుఁ గొల్చెద శౌరి శ్రీహరీ. 100

ఉ. ఎవ్వని తత్త్వమెవ్వఁడును ♦ సిందుప్రంచిత్తముఁ బాయకుండునో
యెవ్వని సత్త్వమీభువన ♦ బృందముఁ బాలన సేయుచుండునో
యెవ్వని శక్తి లోకముల ♦ నెల్లను మోహముఁ గొల్పుచుండునో
యెవ్వని భక్తి ముక్తిరమ ♦ నిచ్చునొ యట్టిఁడ శౌరి శ్రీహరీ.101

చ. రమణఁ జరాచరంబులుద ♦ రంబునఁ దాల్చిన మేటి ! యెంత ప్రే
మమునఁ దలంచి వేఁడినను ♦ మాఱన వెక్కడికేఁగితో ? మహానిచి
త్తములను డిందినావొ పనిఁ ♦ దాలిచి భక్తుల యిండ్లకేగినా
వో మదిపరాకుఁ జెందితివొ ♦ యొప్పుగఁ జెప్పుమి శౌరి శ్రీహరీ. 102

చ. దురితలతోగ్రదాత్ర ఖర ♦ దూషణతూలచయాగ్నిహోత్ర సుం
దరతర దివ్యమంగళ స ♦ నాతనకోమల భవ్యగాత్ర ! ని
ర్జరముని సిద్ధసాధ్యముఖ ♦ సంస్తుతిపాత్ర ! బుధాశ్రితావ్యభా
సురవరసచ్చరిత్ర ! దయఁ ♦ జూడవె కావవె శౌరి శ్రీహరీ. 103

చ. చదువఁగలేదు శాస్త్రములు, ♦ చాలనెఱుంగను లక్షణంబు నీ
పదయుగభక్తి దెందమునఁ ♦ బైకొనుటన్ రచియించినాఁడ స
మ్మదమున నీపయిన్ శతక ♦ ముస్దయఁజేకొనుమయ్య దీనినే
కొదువలు గల్గిన న్విడిచి ♦ గోపరిపాలన శౌరి శ్రీహరీ. 104

మ. నలువాకౌశిక గోత్రవిశ్రుతుఁడనా ♦ నందాభిధానుండ ని
శ్చలధీసమ్ముఁడ ధన్నవాడకులసం ♦ జాతుండ మాధ్వుండ సాం
పలరన్నే సమకూర్చి నీగళమునం ♦ దర్పించు నీచంపకో
త్పలమాలంగయికొమ్మి యాదరముచే ♦ తంగాన్కగా శ్రీహరీ 105

ఉ. నీకివె యర్ఘ్యపాద్యములు ♦ నీకివె యాసన గంధపుష్పముల్
నీకివె ధూపదీపములు ♦ నీకివె పాయస భక్ష్యభోజ్యముల్
నీకివె గంధపేటికలు ♦ నీకివె మానసికోపచారముల్
చేకొనుమయ్య ప్రేమమునఁ ♦ జేరి మదాత్మను శౌరి శ్రీహరీ. 106

చ. జయవినమద్ధనంజయ! వి ♦ శాలదయాపరిపుష్ట దేవతా
చయ! ఖగరాజదీప్తహయ ♦ సంతత సాధిత సాధు భక్తహృ
ద్భయ! భువనత్రయీనుత ప ♦ దద్వయ! దివ్యమహాశుభోన్నతో
దయ! విలసజ్జగన్మయ! యు ♦ దారరమాప్రియ శౌరి శ్రీహరీ. 107

ఉ. మంగళమప్రమేయ! శుభ మంగళపూర్తితభాగధేయ! స
న్మంగళమబ్జనేత్ర! జయ ♦ మంగళ మంబుద నీలగాత్ర! శ్రీ
మంగళ మాదిదేవ! వర ♦ మంగళ మంచిత దివ్యభావ! నీ
మంగళ నామమే శుభస ♦ మాజమొసంగదు! శౌరి శ్రీహరీ. 108

శ్రీ రమా శ్రీ రమణార్పణమస్తు. శ్రీ.